


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 26 ఏప్రిల్ 2025 పేజీలు 8


### తక్కువ ధరకే కేజీ బంగారం

# ఇప్పిస్తానంటూ టోకరా ..!!

- రూ.48.50 లక్షలతో నిందితుడు పరార్ ..
- కర్నూలు టూ టౌన్ లో బాధితులు ఫిర్యాదు ..
- నిందితుడు అరెస్టు, 45.91 లక్షలు రికవరీ ..
- సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయిని గుర్తించిన పోలీసులు..
- ఎవరైనా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటే నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి..



ముద్దాయిని చూపుతున్న పోలీసులు

### వేసవిలో జీడీపీ త్రాగునీటి పథకాలకు

# నీటి సమస్య లేదు

- గాజులదిన్నె ప్రాజెక్టులో 1.2 టీఎంసీల నీరు
- రోజుకు 30 క్యూసెక్కుల నుంచి 35 క్యూసెక్కుల వరకు నీటి ఆవిరి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టులో ప్రస్తుతం 1.2 టీఎంసీ ల నీరు మాత్రమే ఉంది. అయితే అధికారులు మాత్రం ఈ వేసవిలో ప్రాజెక్టు కింద ఉన్న త్రాగునీటి పథకాలకు నీటి సమస్య లేదని జీడీపీ ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం జీడీపీలో నీటి మట్టం 2.0 (గ్రాస్), (1.2లైవ్) టీఎంసీల నీరు ఉన్నట్లు తెలుస్తుంది. మండువేసవిలో ఈ స్థాయిలో నీటినిలువ ఉండటవంతో జీడీపీ త్రాగునీటి పథకాలకు నీటి కొరత లేదని అధికారులు పేర్కొంటున్నారు.

మిగతా 2లో



జీడీపీ లో నిలువు ఉన్న 1.2 టీఎంసీల నీరు

## మలేరియా అంతం ..మనం పాటించే పరిశుభ్రతతోనే సాధ్యం



ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

➲ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ, జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వరరావు

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** ప్రాణాంతకరమైన మలేరియా వ్యాధిని అంతం చేయాలంటే మనం వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారానే మలేరియా వ్యాధిని వ్యాప్తి చేసే దోమ అంతం అవుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ, జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వరరావు పేర్కొన్నారు.

మిగతా 2లో

### చిత్తడి నేలల పరిరక్షణకు

# చర్యలు చేపట్టండి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్‌ల్యాండ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రాము నాయక్ డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డీవోలు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలలు గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాల జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్‌ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని,ఇందులో 10

మిగతా 2లో

### పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి

# ఆంక్షలు విధించాలి

విహెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య



మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి ఆంక్షలు విధించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య అన్నారు. విహెచ్‌పి ఆద్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్ వద్ద కాశ్మీర్‌లో ఉగ్రమూకల చేతిలో దారుణంగా హత్యకు గురైన హిందూ బంధువులకు అశ్రు నివాళి అందించే శ్రద్ధాంజలి శిబిరంలో విహెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రమూకలు ఏ తప్పూ చేయని అమాయక హిందూ బంధువులను తలలో బుల్లెట్లు దింపి కాల్చి చంపిన ఆ ముష్కర ఉగ్రవాదులు ఏమి

మిగతా 2లో

### లాంగ్ స్టాండింగ్ పోలీసులకు

# నేడు కౌన్సిలింగ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో ఒకే స్టేషన్‌లో ఎక్కువకాలం పనిచేసిన పోలీసులకు నేడు శనివారం కౌన్సిలింగ్ ద్వారా స్థానచలనం కల్పిస్తున్నట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్నేళ్లుగా కానిస్టేబుల్ నుంచి ఏ ఎస్ఐ వరకు కర్నూలు డివిజన్‌తో పాటు జిల్లా మొత్తం ఎక్కువకాలంగా పనిచేస్తున్న 150మంది పోలీసులకు కౌన్సిలింగ్ ద్వారా స్థానచలనం కల్పించేందుకు శ్రీకారం చుట్టారు. అలాగే టౌన్ పరిధిలో కొంతమంది కానిస్టేబుళ్లు టౌన్ వదలకుండ ఏదో ఓ స్టేషన్‌లో టౌన్‌లోనే ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వస్తుండడంతో వారిని కూడా బదిలీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. పోలీసుల సాధారణ బదిలీల్లో భాగంగా గత సంవత్సరం ఎన్నికల కారణంగా బదిలీలు పూర్తి స్థాయిలో నిర్వహించలేక అనుకూలమైన వారికి అనుకూలమైన చోట బదిలీ చేశారు. అయితే ఈ సారి ముందుగా సాదారణ బదిలీలు చేపడుతున్న జిల్లా ఎస్పీ గతం మాదిరిగానే చేస్తారా.. లేక రాజకీయ ఒత్తిడికి తలొగ్గి అదే స్టేషన్ లేదా పక్క స్టేషన్‌లకు బదిలీ చేస్తాతారా.. బదిలీ తర్వాత కూడా రాజకీయ రెకమెండేషన్‌తో నెలరోజుల్లోపే తిరిగి అదే స్టేషన్లకు వస్తారా..అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై జిల్లా ఎస్పీ ఎలా స్పందిస్తారో చూద్దాం.

### జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికలకు 2లో

# నివేదికలు ఇవ్వండి

# వేసవిలో జీడీపీ త్రాగునీటి పథకాలకు నీటి సమస్య లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ వేసవిలో ఎండల మండిపోతున్నాయి. గత రెండు మూడు రోజులుగా 42 డిగ్రీల ఎండ నమోదు అవుతుంది. ఎండల వేడిమికి తట్టుకోలేక ప్రజలు అల్లాడుతున్నారు. అయితే ఎండలు పెరిగే కొద్ది ప్రాజెక్టు నీరు ఆవిరి రూపంలో రోజుకు 30 నుంచి 35 క్యూసెక్కుల నీరు అవిరి అవుతున్నట్లు తెలుస్తుంది. మే నెలలలో ఎండతీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీంతో జూన్, జూలై నెలలో వర్షాలు కురిసి ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరేవరకు త్రాగునీటి పథకాలకు ఇబ్బంది ఉంటుందా లేదా అన్నది స్పష్టంగా చెప్పడానికి వీలు కావడం లేదు అన్నది వాస్తవం. గాజులదిన్నె ప్రాజెక్టు కింద బండగట్టు, డోన్, క్రిష్ణగిరి నీటి పథకాల కింద దాదాపు 120 గ్రామాలకు తాగు నీరు సరఫరా అవుతుంది. అయితే అవసర సమయంలో కర్నూలు,


జీడీపీలో తగ్గు తున్న నీటి మట్టం

కోడుమూరు, గూడురు, బెళగల్, నగరాలకు త్రాగునీటి కోసం అధిక నీటిని తరలిస్తే కొంత ఇబ్బంది గా మారచ్చని తెలుస్తుంది.

# తక్కువ ధరకే కేజీ బంగారం ఇప్పిస్తానంటూ టోకరా ..!!

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం .నం. 95/2025యు/ఎస్ 318(4)బిఎన్ఎస్ తేదీ 21-04-2025 కేసులో తెలంగాణకు చెందిన ముద్దాయి రంగు నాగేష్ అలియాస్ నాగిరెడ్డిని అరెస్టు చేసినట్లు టుటౌన్ ఎస్ఐ జివి నాగరాజారావు తెలిపారు. శుక్రవారం ముద్దాయి రంగు నాగేష్‌ను విలేకర్ల ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. ముద్దాయి తక్కువ ధరకు బంగారం ఇప్పించి దానిని ఎక్కువ ధరకు అమ్మి పెడతానని చెప్పి హైదరాబాద్ సరూర్ నగర్ నందు నివాసముంటున్న సంతోషిమాత అనే మహిళకు మాయమాటలు చెప్పి మీరు రూ.60లక్షలు డబ్బులిస్తే ఒక కేజీ బంగారం కొని మరలా అదే కేజి బంగారాన్న


స్వాధీనం చేసుకున్న నగదు

రూ.30లక్షల లాభంతో రూ.90లక్షలకు అమ్మిస్తానని వచ్చిన లాబంలో తనకు కొద్దిపాటి సొమ్ము ఇస్తే చాలని నమ్మించగా సంతోషిమాత తన భర్త శ్రీశైలంలు కొన్నిరోజుల క్రితం సొంత ఇంటిని అమ్మిన డబ్బు రూ.48.50లక్షలు తీసుకుని ఈ నెల 19న ఉదయం ముద్దాయి తెచ్చిన అద్దె కారులో హైదరాబాద్ నుండి కర్నూలుకు వచ్చి సంతోషిమాత, శ్రీశైలంలను నగరంలోని శ్రీ సాయిబాబా దేవాలయం దగ్గర ఉంచి వారితో తాను బంగారం కొనే సమయంలో వేరే వ్యక్తులు ఉండకూడదని నమ్మించి తాను తెచ్చుకున్న అద్దె కారులో రూ.48.50లక్షల డబ్బు కలిగిన బ్యాగుతో బయలుదేరి కర్నూలు బస్టాండ్ చేరుకుని అక్కడ కారు డ్రైవర్‌కు బాడుగ డబ్బులు ఇచ్చి పంపించి ముద్దాయి డబ్బులు కలిగిన బ్యాగుతో హుడాయించినట్లు తెలిపారు. సంతోషిమాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిని హైదరాబాద్ సిటీ నందు కనిపెట్టి అతని నుండి రూ.45.91లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు.

# మలేరియా అంతం.. మనం పాటించే పరిశుభ్రతతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ, జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయం నుంచి ప్రారంభమై సాయిబాబా నగర్ ఆర్చీ వరకు నిర్వహించారు. మలేరియా అంతం మనతోనే అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ వెంకటరమణ, వి కామేశ్వరరావులు మాట్లాడుతూ మాట్లాడుతూ మలేరియా వ్యాధి మంచినీటిలో పెరిగే ఆడ అనాపిలస్ దోమ కాలువల్ల వస్తుందని అన్నారు. మలేరియా వ్యాధిని జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించడం ద్వారా గుర్తించ వచ్చని, వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్సలు తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కొంత నివారించవచ్చునని తెలిపారు. అలాగే ఇంటిలో రాత్రుళ్లు వేపకు పొగ వేసుకోవడం ద్వారా పూర్తిగా దోమలను నివారించవచ్చునని అన్నారు. దోమ చిన్నదే ఐనా దాని వల్ల వచ్చే అనర్థాలు ఎక్కువని, మలేరియా నివారణ ప్రజలందరి బాధ్యతని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీరు నిల్వ లేకుండా చూడడం, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం వల్ల దోమలు పెరగకుండా ఉంటాయని తెలిపారు. తద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. దోమల అంతం-ఆరోగ్య శాఖ పంతం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ శారదాబాయి, జిల్లా వ్యాధి నిరోదక టీకాల అధికారి డాక్టర్ సుదర్శన్ బాబు, జిల్లా ప్రొగ్రామ్ మానిటరింగ్ అధికారి డాక్టర్ అంకిరెడ్డి, డాక్టర్ కాంతా రావునాయ క్, డాక్టర్ భరత్‌కుమార్, డాక్టర్ శ్రీజ, డెమో శ్రీరవీంద్ర నాయక్, ఏఎంఓఐ/సి ఎస్ రామ విజయరెడ్డి, నంద్యాల సబ్ యూనిట్ అధికారి డి.వెంకటేశ్వరరెడ్డి, మలేరియా ఆఫీస్ సిబ్బంది, నంద్యాల పట్టణ ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, గ్రామ శివారు ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి 111 మందిపై కేసులు నమోదు చేశారు. వాహన చట్టం ఉల్లంఘించిన 194 మందికి రూ.97,640లు జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 26 మందిపై కేసులు నమోదు చేశారు. ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో గ్రామ సభలు నిర్వహించి అల్లర్లు లేకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



తనిఖీలు చేపడుతున్న పోలీసులు

తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**విద్యుత్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర**

**డోన్, మేజర్‌న్యూస్‌:**

నేడు మండల పరిధిలోని జగదుర్తి సబ్‌స్టేషన్ పరిధిలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నందున వెల్దుర్తి 33కెవి ఫీడర్ లైన్ షిఫ్ట్ కారణంగా ఉదయం 7:00ల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జగదుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మరియు ఇండస్ట్రీయల్‌కు విద్యుత్ అంతరాయం ఉంటుందని శుక్రవారం విద్యుత్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగదుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులకు సరఫరా చేయవలసిన త్రీఫేస్ విద్యుత్‌ను రాత్రి 3:00 గంటల నుండి ఉదయం 7:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సరఫరాలో అంతరాయానికి విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

అటవీ శాఖ పరిధిలో , ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

## పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి ఆంక్షలు విధించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆశిస్తున్నారని, హిందువులే వారి లక్ష్యం అని దేశంలో మెజార్టీగా ఉన్న హిందువులను భయభ్రాంతులకు గురి చేసి దేశం వదిలి పారిపోయేలా చేయాలన్నదే వారి లక్ష్యంగా ఉందని దీని కోసం సిగ్గు..ఎగ్గు..లేని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే కుహనా లౌకికవాదులు, మేధావులు ఇతోధికం



మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

గా వారికి సహాయం చేస్తున్నారన్నారు. ఇది ఇలాగే జరిగితే ఒకప్పుడు హిందువు ఉండేవాడు అనే రోజులు వచ్చినా ఆశ్చర్య పడక్కర్లేదన్నారు. కుల, భాష, వర్ణం, వర్గాలకు అతీతంగా ఇప్పటికైనా స్పందించి ఉగ్రవాదానికి లేక ఉగ్రవాదికి వ్యతిరేకంగా మన తీవ్రమైన స్వరాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలన్నారు. విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ మతం కోసం మారణకాండను జరిపే గుంటనక్కలు కాచుకుని ఉన్నాయని హిందువులు ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులు, కుల సంఘాల కార్యకర్తలు, లలితాపీఠం వ్యవస్థాపకులు సుబ్బిస్వామి(మేడా సుబ్రమణ్యం), విహెచ్‌పి రాష్ట్ర మీడియా కన్వినర్ మాళిగి భాను ప్రకాష్, విశేష సంపర్క కన్వినర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ మతం పేరుతో కాశ్మీర్‌లో పాకిస్తాన్ చేస్తున్న ఉగ్ర మారణ హోమాన్ని ఇకనైనా ఆపేయాలని లేకపోతే యుద్ధం ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. మతం కోసం మారణ హోమం చేస్తున్న ఉగ్రమూకలు పిరికిపంద చర్యలు మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్ , రాష్ట్ర ధర్మ ప్రచార ప్రముఖ అనంత విశ్వ ప్రసాద్, విహెచ్‌పి జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి గూడూరు గిరి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా సామాజిక ప్రముఖ జంపాల నవీన్ కుమార్, జిల్లా మందిర ప్రముఖ శివకోటి చంద్రశేఖర్, విభాగ్ సమరసత ప్రముఖ గోరంట్ల రమణ, బాబురావు, ఉపేంద్ర నాయక్, అనిల్ సింగ్, ముత్యాల ఈశ్వర్, బీసన్న, జయప్రకాశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అమృతాపురంలో వ్యక్తి హత్య..

**గుర్తు తెలియని వ్యక్తులు చంపి వంకలో పడవేసిన వైనం..**


వెంకటేష్ చౌదరి( ఫైల్ ఫొటో)

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలోని అమృతాపురంగ్రామానికి చెందినసాంబశివన్న కుమారుడు వెంకటేష్ చౌదరి(47)ని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా చంపి సిద్ధాపురంవంకలో పడవేశారు.హాలహర్వి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమృతాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ చౌదరి గ్రామంలో గత ఎన్నికల ముందు వైసిపి సానుభూతి పరుడిగా ఉన్నారు.అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వలేదని తెలిసింది.అయితే మధ్యాహ్నం ఇంటి నుండి పొలానికి వెళ్లిన వెంకటేష్ చౌదరి సాయంత్రం శవమై పొలం పక్కన వంకలో కనిపించాడు. అటుగా వెళ్తున్న మేకల కాపరులు వెంకటేశ్ మృతదేహం చూసి గ్రామస్థులకు సమాచారం అందించారు.వెంకటేష్ గ్రామంలోనే గాక చుట్టుపక్కల గ్రామాల్లో రైతులకు చాలా వరకు అప్పులు ఇచ్చారని ఇచ్చినవారిపై ఒత్తిడి తేవడంతో అప్పు తీసుకున్న వారు హత్య చేసి ఉండవచ్చని లేదా పొలం తగాదా వల్ల కూడా హత్య చేసి ఉండవచ్చని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు హాలహర్వి ఎస్సై చంద్ర కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ఆసుపత్రికి తరలించారు.

## ముస్లీం స్మశానవాటికకు రూ.66 లక్షల నిధులు మంజూరు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని భీమవరం గ్రామంలో ముస్లీంల స్మశానవాటిక అభివృద్ధి, ప్రహరీ గోడ నిర్మాణం కోసం రాష్ట్ర మైనార్టి సంక్షేమ శాఖ నుంచి రూ.66 లక్షలు మంజూరు అయ్యాయి. ఇందులో కీలకపాత్ర పోషించిన టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ను గ్రామ ముస్లీం పెద్దలు, సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమవరం గ్రామ ముస్లీం ముతావలి అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ భీమవరం గ్రామంలో శాశ్వత ముస్లీం స్మశానవాటిక లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ విషయమై ఫిరోజ్‌ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి చొరవ తీసుకున్నారని అన్నారు. ప్రభుత్వం 1.60 ఎకరాలు కేటాయించిందన్నారు. అదే విధంగా అభివృద్ధి కోసం మంత్రి ఫరూక్ సూచనలతో రూ.66 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లకు రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికలకు నివేదికలు ఇవ్వండి

## – జిల్లా కలెక్టర్ రాజకుమారి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విపత్తు నిర్వహణ జాగ్రత్త చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుంచి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకన్ రిపోర్ట్ ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. జిల్లాలో 21వాగులు 54గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్‌అండ్‌బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30కాజ్‌వేలు ఉన్నాయని వాటిని పరిశీలించి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుందని అందులో ఎక్కువ శాతం బనగానపల్లెలో 6వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయని అందులో ఉన్న వారికి అర్హత మేరకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్‌లో మార్కుల పర్సెంటేజ్‌ను తొలగించాలి

## – కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపిన నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి నోటిఫి కేషన్‌లో మార్క్స్ పర్సెంటేజ్‌ను వెంటనే తొల గించి అర్హులైన ప్రతిఒక్కరికి అవకాశం కల్పించాలని ఏపి నిరుద్యోగ ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అవి నాష్ శెట్టి, జిల్లా అధ్యక్షులు చిన్న సుంకన్నలు అన్నారు. శుక్రవారం ఏపి నిరుద్యోగ ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యం లో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైమరీ, అప్పర్,ప్రైమరీ స్కూళ్లలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను సైతం యుఐడిపిడి చేసిన వారికి పిఈటీలుగా అవకాశం కల్పించాలన్నారు. 2025 డిఎస్సి నోటిఫికేషన్‌లో ప్రతి మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలకు పిఈటిలను డిఎస్సి ద్వారా నియమించాలన్నారు. ప్రొఫెషనల్ కోర్సులో పర్సెంటేజ్ శాతాన్ని తీసుకుని డిఎస్సిలో అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరిం చారు. అనంతరం డిఆర్‌ఓ వెంకట నారాయ ణమ్మ, జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ పాల్‌లను కలిసి వినతిపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్, నరసింహ, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

# రెవెన్యూ అధికారుల మాయాజాలం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండల తహశీల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారుల మాయాజాలంతో నిజమైన రైతులు వారి పొలాలకు సంబంధించిన రికార్డులు మార్చడంలో చేతివాటం ప్రదర్శన ఎంతో అద్భుతమని బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలోని పోతుదొడ్డి గ్రామంలో సర్వే నెంబర్ 82-1ఏ1 కల్లా లక్ష్మిరెడ్డి పేరు మీద 3.20 ఎకరాల భూమి ఉంది. గతంలో రిజిష్టర్ కార్యాలయంకు రిజిష్టర్‌కు వెళ్ళగా అక్కడ అధికారులు మీ భూమి రెవెన్యూ రికార్డుల్లో ఉంది కాని ఆన్‌లైన్ ఉంది, 1బీ ఉంది కానీ వెబ్‌ల్యాండ్‌లో చూపించడం లేదు, మీ సేవ కేంద్రంలో అడంగల్ తీసుకురావాలని అని కోరారు. మీసేవ కేంద్రంలో అడంగల్ రావడంలేదు అని రైతు చెప్పడంతో రిజిష్టర్ కార్యాలయం వారు రిజిష్టర్ చేయలేము అన్నారు. దీంతో రెవెన్యూ అధికారుల చేతివాటం బయటపడిందన్నారు. అనంతరం సమస్యను తహశీల్దార్ కె.భారతి వివరించగా, త్వరలోనే ఈ విషయంపై విచారణ జరిపి, సదరు రైతుకు న్యాయం జరిగేలా చూస్తామన్నారని తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారుల చేతివాటంపై జిల్లా అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని రైతుకు న్యాయం చేయాలని బీజేపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, బీజేపి నాయకులు చలపతిరావు, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డిలు పాల్గొన్నారు.



రైతుకు న్యాయం చేయాలని కోరుతున్న బీజేపి నాయకులు

# నేడు రామకృష్ణా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం ఎస్‌బిఐ కాలనీలోని శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నేడు శనివారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేళాలో దాదాపు 8 బహుళ జాతి కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఫార్మా, నర్సింగ్, తదితర విద్యార్థులు ఉన్న వారు అర్హులని అన్నారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలు జీతం ఉంటుందని తెలిపారు. రామకృష్ణా విద్యా సంస్థల సీనియర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కొరకు నిర్వహిస్తున్న ఈ మేళాలో పాల్గొనే వారు ఆధార్, విద్యార్హత పత్రాల జిరాక్సులు, ఫోటోలు, బయోడేటాతో హాజరు కావాలని తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో అర్హత పొందిన వారు హైదరాబాద్, బెంగుళూరు కేంద్రంగా ఆయా కంపెనీల్లో అసిస్టెంట్ మేనేజర్, సేల్స్ అసోసియేట్, బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల్లోపు కళాశాలలో హాజరుకావాలని తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుబ్బయ్య

# వాము క్వింటం రూ.23,288లు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వివిధ రకాల పంట ఉత్పత్తులు వచ్చాయి. శుక్రవారం వాము క్వింటం ధర రూ. 23,288లు పలికింది. మిర్చి బ్యాడిగ రకం క్వింటం రూ. 11,019లు వచ్చింది. తాజారకం మిర్చి ధర రూ. 10,299లు, కందులు క్వింటం ధర రూ. 7108లకు వ్యాపారులు కొన్నారు. మినుములు క్వింటం ధర రూ. 7150లు, వేరుశనగకాయలు క్వింటం ధర రూ. 6921లు, ఆముదాలు క్వింటం ధర రూ. 5930లు వచ్చింది. శనగలు క్వింటాల ధర రూ. 5789లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. రబీ సీజన్‌లో ఎంతో కష్టపడి పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది.

# నేడు నగరపాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 26న నేడు శనివారం నగరపాలక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమీషనర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మేయర్ బివై రామయ్య అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌తో పాటు ఎంపిలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిలు హాజరవుతారన్నారు. కావున డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో 19అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

# ఒక్కొక్క ఇంటికి రెండు కొళాయి కనెక్షన్లు

## పట్టించుకోని మేజర్ గ్రామపంచాయతీ అధికారులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఒకరోజు ఒక లైన్‌కి గ్రామ పంచాయితీ సిబ్బంది నీటిని సరఫరా చేస్తే ఆ లైన్‌కు సంబంధించి నీటిని పట్టుకోవడం జరుగుతుంది. మరుసటి రోజు మరల ఇంకొక లైన్‌కు వదిలితే ఆ రోజుకు సంబంధించి ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఒక లైన్ ఏర్పాటు చేసుకోవడం ఈ మధ్యకాలంలో వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలో అధికం అవుతుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. మరీ ముఖ్యంగా వేసవికాలం ఉండడంతో ఇప్పటికే వెల్దుర్తి పట్టణంలో పది రోజులకు ఒకసారి త్రాగునీరు రావడం కూడా చాలా కష్టంగా ఉంది. ఇది గమనించని పంచాయితీ అధికారులు ఒకే ఇంటికి రెండు కొళాయి కనెక్షన్‌లు ఏర్పాటు చేయడం చాలా విడ్డూరంగా ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. క్రిష్ణగిరి రిజర్వాయర్ నుండి వెల్దుర్తి పట్టణానికి దాదాపు రూ. 5కోట్ల నిధులతో త్రాగునీరు రావడానికి గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసినా అవి ఇప్పటికీ దాదాపు 14 నెలలు కావస్తున్నా వెల్దుర్తి పట్టణానికి క్రిష్ణగిరి రిజర్వాయర్ నుండి త్రాగునీరు రాకపోవడం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయితీ అధికారి నిర్లక్ష్యమా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొళాయి పన్నులు వసూళ్ళు చేస్తున్నారే తప్పా, పట్టణానికి త్రాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులు గమనించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఒకే ఇంటికి రెండు కొళాయి కనెక్షన్లు ఉన్న వైనం

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీకొని పింజరి షాలీబాషా(36) అనే వ్యక్తి మృతిచెందిన సంఘటన బి తాండ్రపాడు సమీపంలో తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున పింజరి షాలీబాషా మద్యం సేవించి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో గుర్తుతెలియని వాహనం ఆ వ్యక్తిపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తాలుక పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తాలుక పోలీసులు తెలిపారు.

# జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం...

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రాలయం జనసేన ఇంచార్జీ లక్ష్మన్న పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయం మండలంలో జనసేన ఆధ్వర్యంలో మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించేందుకు అంత ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. దేశప్రజలంతా ఉగ్రవాదంపై గళం విప్పాల్సిన సమయం వచ్చిందని, ఉగ్రవాదం ఎక్కడ ఉన్న కూకటి వేళ్లతో పేకలించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దేశంలో ఐక్యమత్యంగా ఉన్న హిందూ, ముస్లీంల మధ్య గొడవలు పెట్టేందుకు ఇలాంటి దాడులు జరుగుతున్నాయన్నారు. పెహల్‌గాంలో ఘటన అత్యంత కిరాతకమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీరారెడ్డి, నరసింహులు, రవిచంద్ర, రామచంద్ర, రఘు, ఆలి, భీమయ్య, బాష, బసయ్య, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మౌనదీక్ష చేస్తున్న జనసేన నాయకులు



సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

## నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

– ఏపి నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలవీటి విజయకుమార్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాడని ఏపి నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలవీటి విజయకుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని బి క్యాంపు సమీపంలో గల బిసి భవన్‌లో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు నెలవారి భృతిని రూ.25వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాయీబ్రాహ్మణులకు నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేస్తూ ప్రతి ఎండోమెంట్ దేవస్థానంలో ఒకరిని డైరెక్టర్‌గా నియమించిందన్నారు. అలాగే సెలూన్ షాప్‌లకు 200యూనిట్లు సబ్సీడీ ఇస్తూ ఆర్థిక భారం తగ్గించిందన్నారు. రాష్ట్రంలోని నాయీబ్రాహ్మణులందరు తెదేపాకు విశ్వాసంగా కృతజ్ఞతగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనంద రామనారాయణరెడ్డిలకు నాయీబ్రాహ్మణ సోదర, సోదరీమణుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయీబ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కార్యదర్శి ప్రతాప్, హరి, నాగేంద్ర, నాయీబ్రాహ్మణ నాయకులు సుధాకర్, నాగరాజు, రవికుమార్, పసుపుల మధు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంపెంట రాంబాబు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టిడిపి నేత కుమ్మరి రామకృష్ణ, టిడిపి బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పిజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో ఉపేక్షణలు వద్దు..

- ప్రభుత్వ కార్యాలయాలైన నిర్లక్ష్యం చెయ్యకండి
- కౌన్సిల్లో టిడిపి ఫ్లోర్‌లీడర్ దయాసాగర్ మండిపాటు
- ఉగ్రదాడిపై కౌన్సిల్ సంతాపం వ్యక్తం
- ఈ వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తనివ్వం
- అధికార పక్షం సమస్యల మొర



ఉగ్రవాద చర్యల పట్ల మూనాన్ని పాటిస్తున్న కౌన్సిల్

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు మున్సిపల్ ఆస్తి పన్నులు వసూళ్లు చేయ్యడంలో ఎవరిని ఉపేక్షించకండి , ప్రజల నుండి ఆస్తి పన్నులు బాగానే వస్తున్నప్పటికి ప్రభుత్వ కార్యాలయాల నుండి ఆస్తి పన్నును వసూళ్లు చేయ్యడంలో నిర్లక్ష్యం చేయడం కారణంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాల్టీల కంటే 30 స్థానంలో ఉన్నాం అంటేనే అర్థం అవుతుంది కావున వసూళ్లు విషయంలో రాజీ వద్దంటూ టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కెఎస్ రఘు అద్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ముందుగా ఉగ్రవాదులు పహల్గాంలో చేసిన దాడిలో మృతి చెందిన వారిపట్ల మౌనం పాటించారు. ఆనంతరం వైస చైర్మన్ నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ ఉగ్రవాదులు చేపట్టి చర్య చాల హేయమైనది అట్టి వారిని వదిలి పెట్టకూడదన్నారు. అనంతరం మున్సిల్ అజెండాలోని 31 అంశాలతో పాటు టెబుల్ అజెండాలోని 5 అంశాలకు ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ పోస్టాఫీస్ ఆస్తీ పన్ను బకాయిలు 30 లక్షలు మేర ఉన్నాయని గుర్తు చేసి వాటితో పాటు ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పనులను వసూళ్లు చేసి మున్సిపల్ ఆదాయం పెంచాలన్నారు. అయితే పన్నుల వసూళ్లలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో మన ఎమ్మిగనూరు మున్సిపాలిటి ముందజలో ఉందని కమీషనర్ గంగిరెడ్డి వివరించారు. అనంతరం అధికార పక్షం వైకాపా కౌన్సిలర్‌లు శివప్రసాద్, కేశవరెడ్డి, అంపమ్మలు వారి వార్డుల్లో నెలకున్న సమస్యలు పరిష్కారం ఎప్పుడు చూపుతారని అధికారులను నిలదీశారు. త్వరలో ప్రజలకు అవసరం అయిన రోడ్లు, మౌలిక వసతుల కల్పన చేపట్టాలనా మండి పడ్డారు. కమీషనర్ గంగిరెడ్డి సమాదానం అందిస్తూ త్వరలో పనులన్నింటిని చేపించడం జరుగుతుందన్నారు. పట్టణానికి తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకుంటాం అన్నారు తుంగభద్ర దిగువ కాలువ నీరు ఓ నెల రోజులు సరిపడతాయని ప్రత్యామ్నాయంగా పులికనుమ నుండిని నీరు మళ్లించి తాగు నీరు కనీసం జూలై మాసం వరకు అందు బాటులో ఉంచే చర్యలు జిల్లా అధికారుల ద్వారా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరెడి సహకారంతో సాదించుకున్నాం అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు అల్లర్లు, గొడవల జోలికి వెళ్లకూడదు : డిఎస్పీ బాబు ప్రసాద్

– ముజఫర్ నగర్‌లో కార్డెన్ సెర్చ్



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** రౌడీషీటర్లు అల్లర్లు, గొడవల జోలికి వెళ్లకూడదని కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ, ఆర్ముడు పోలీసు బృందాలుగా ఏర్పడి 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముజఫర్ నగర్‌లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్లతో పాటు పలువురి ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. డ్రోన్‌కెమెరాతో గట్టి నిఘా ఉంచారు. వాహన పత్రాలు సరిగా లేని 19బైక్‌లు, 3ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ముజఫర్ నగర్ ప్రజలతో డిఎస్పీ బాబు ప్రసాద్ సమావేశం నిర్వహించారు. నేరాల అదుపునకు ప్రజలు సహకారం అందించాలన్నారు. ఈ తనిఖీల్లో సిఐలు మధుసుదన్‌గౌడ్, మన్సురుద్దీన్, శ్రీధర్, నాగశేఖర్, ఎస్ఐలు, 15మంది స్పెషల్ పార్టీ బృందాలు, మొత్తం 100మంది పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**డోన్, మేజర్‌న్యూస్:** నేడు మండల పరిధిలోని జగదూర్తి సబ్‌స్టేషన్ పరిధిలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నందున వెల్దుర్తి 33కెవి ఫీడర్ లైన్ షిఫ్ట్ కారణంగా ఉదయం 7:00ల నుంచి మద్యాహ్నం 2:00 గంటల వరకు జగదూర్తి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మరియు ఇండస్ట్రీయల్‌కు విద్యుత్ అంతరాయం ఉంటుందని శుక్రవారం విద్యుత్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగదూర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులకు సరఫరా చేయవలసిన త్రీఫేస్ విద్యుత్‌ను రాత్రి 3:00 గంటల నుండి ఉదయం 7:00 గంటల వరకు, మద్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## పర్యాటకులను కాల్చి చంపిన వారిని కఠినంగా శిక్షించాలి



కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పహల్గామ్‌లో భారతీయులైన పర్యాటకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ భరత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఎమ్మెస్ఎఫ్ నాయకులు భూపాల్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం ముందు కొవ్వొత్తుల ప్రదర్శనతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ దుర్బుద్ధిని ప్రదర్శిస్తూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. ఈ సంఘటన యావత్ ప్రపంచాన్ని కుదిపేసిందన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్నదేశాలు స్పందించి పాకిస్తాన్‌ను దోషిగా నిలబెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ఆర్‌యు రిజిస్ట్రార్ డా. విజయకుమార్ నాయుడు, సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మద్దిలేటి, మౌలాలి, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల మధ్య స్థల వివాదం



మాట్లాడుతున్న గ్రామస్తులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కె మార్కాపురం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయం స్వల్ప స్థల వివాదం చోటు చేసుకుంది. గ్రామంలోని ఎస్‌సి కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని దళితులు నిర్ణయం తీసుకున్నారు. విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంలో ఎస్‌సి కాలనీవాసుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. 20సం॥ల నుంచి చిన్న బంకు వేసుకుని జీవనం సాగిస్తున్న గిడ్డయ్యకు చెందిన బంకు ఉన్న స్థలంలోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కొందరు పట్టుపట్టారని గిడ్డయ్య భార్య ఈశ్వరమ్మ వారి బంధువులు తెలిపారు. బంకు తీసివేస్తే తాము జీవనోపాధి కోల్పోతామని అనుకూలంగా ఉన్న వేరే చోట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాదని వారు తెలిపారు. అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లు పెద్ద అయ్యన్న, కొమ్ము పెద్ద పక్కీరన్న, నాగేశ్వరరావు, కళ్లు సురేంద్ర, అకెపోగు నాగరాజు తదితరులున్నారు.

## ముత్యాలపాడులో ప్రారంభమైన పరిశుద్ధ జన్మోత్సవ ఆలయ రెండవ వార్షికోత్సవము ( దొరల తిరుణాల )



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధి లోని ముత్యాలపాడు గ్రామం లో శుక్రవారం పరిశుద్ధ జన్మో త్సవ ( ఎస్ పి జి ) రెండవ పున: నిర్మాణ ప్రతిష్ట ( దొరల తిరుణాల ప్రారంభమైంది. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ రామనాధుల ఆడ మ్ ఇమ్మానియేల్ సంజీవ రా జు ఉదయం ప్రార్థనలతోప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి చరిత్రను చదివి వినిపించారు. అనంతరం ఎస్పీజీ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణంలో వృషభరాజములకు బండలాగుడు పోటీలను ప్రార్థనతో ప్రారంభించారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి ప్రత్యేక ప్రార్థనలతో, భజన కార్యక్రమాలను సంఘ పెద్దల ఏర్పాటు చేయడం జరిగింది. నేడు పరిశుద్ధ జన్మోత్సవ పున:నిర్మాణ ప్రతిష్ట నంద్యాల అధ్యక్ష ఖండపు కృష్ణ గోదావరి డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్. డా : తంటెపూడి జార్జి కర్నేలియస్ బిషప్ గారిచే ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రత్యేక ప్రార్థనలకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచిత భోజనం కల్పించబడుతుందన్నారు.

## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు రఘురామిరెడ్డి, డాక్టర్ సుజాతలు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవంగా పట్టణంలో డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ, అవగాహన కార్యక్రమం చేపట్టార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దామన్నారు. చలి, వనకుతో జ్వరం వస్తే వెంటనే రక్త పరీక్ష చేయించుకొని మందులు వాడాలని సూచించారు. దోమలు పెరగకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. సాయంత్ర పూట వేపాకుపొగ వేసుకొనవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు రవి కుమార్, ప్రకాష్, వరలక్ష్మి, ఉమామహేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు చాముండేశ్వరి, శంకరమ్మ, కలావతి, చైతన్య, వసుంధర, లక్ష్మి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ పై హత్యాయత్నం

- పక్కా ప్రణాళికతో హత్యకు కుట్రపన్నిన ఏటుజెడ్ బాబు
- శ్యామ్‌సుందర్‌లాల్‌ను పరామర్శించిన పలువురు ప్రముఖులు
- దాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి ఫరూక్



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఖండే శ్యామ్‌సుందర్‌లాల్



నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖండే శ్యామ్‌సుందర్‌లాల్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలకు చెందిన టీడీపీ నాయకుడు కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్‌పై హత్యాయత్నం జరిగింది. పక్కా ప్రణాళికతో వ్యూహాత్మకంగా ఏటుజెడ్ బాబు అలియాస్ వెంకటేష్‌బాబు హత్యకు కుట్రపన్నారు. దాడి ఘటన తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ సన్నిహితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి తనయుడు ఫిరోజ్ నంద్యాల ప్రభుత్వాసుపత్రికి వచ్చి పరామర్శించారు. పలువురు ప్రముఖులు, టీడీపీ నాయకులు, శ్రేయోభిలాషులు ఆయనను పరామర్శించారు. వివరాల్లోకి వెళ్లితే ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ తన కుటుంబంతో ప్రతి రోజు టెక్కె మార్కెట్ యార్డులో వాకింగ్ చేస్తారు. పక్కనే ఉన్న ఒక యోగా సెంటర్ వద్ద మున్సిపల్ కార్యాలయం వెనుక శ్యామ్‌సుందర్‌లాల్, మరికొందరు కొనుగోలు చేసిన పొలం వివాదాస్పదమంటూ ముద్రించిన కరపత్రాలను ఏటుజెడ్ బాబు పంచుతున్నారు. ఆ సమాచారాన్ని శ్యామ్‌సుందర్‌లాల్ సన్నిహితుడు టీడీపీ నాయకుడు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తాకు సమాచారం రావడంతో ఆయన విషయాన్ని తెలియజేసేందుకు టెక్కె మార్కెట్ యార్డు వద్దకు వెళ్లారు. అక్కడే ఉన్న శ్యామ్‌సుందర్‌లాల్ సతీమణి ఖండే వాణికి విషయం తెలిపారు. ఆమె తన డ్రైవర్ సతీష్‌తో కలిసి యోగా సెంటర్ వద్దకు వెళ్లారు. అక్కడే ఉన్న ఏటుజెడ్ బాబుతో మాట్లాడుతూ మీకు మీకు ఏమైనా ఉంటే చూసుకోవాలని మహిళలను రోడ్డు పైకి లాగడం సరైన పద్ధతి కాదని తెలిపే ప్రయత్నం చేశారు. అదే సమయంలో వెంకటేష్ బాబు ఆమె పైకి దురుసుగా వచ్చి చేయి పట్టుకునే ప్రయత్నం చేశారు. పక్కనే ఉన్న సతీష్ అడ్డుకోబోయారు. సతీష్‌ను వెంకటేష్ బాబు కులం పేరుతో ధూషణకు దిగారు. ఆ సమయంలో అక్కడికి చేరుకున్న శ్యామ్‌సుందర్‌లాల్, బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా వెంకటేష్ బాబుతో ఇది సరైన పద్ధతి కాదని అంటుండగానే పక్కనే ఉన్న దిమ్మెను శ్యామ్‌సుందర్‌లాల్ తలపై విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన శ్యామ్‌సుందర్‌లాల్ వెనుకకు జరుగడంతో సిమెంట్ దిమ్మె అతని కుడి కాలుపై పడటంతో బొటనవేలు, పక్క వేలు చిట్లాయి. ఆ సమయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పక్కా వ్యూహంతో వెంకటేష్ బాబు అక్కడే ఉన్న సిమెంట్ రోడ్డుపై పడి తనంతకు తాను దెబ్బలు తగిలించుకునే ప్రయత్నం చేశారు. స్థానికులు ఘటన సమాచారాన్ని పోలీసులకు చేరవేయడంతో వారు అక్కడికి చేరుకుని వెంకటేష్ బాబును నంద్యాల టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఖండే శ్యామ్‌సుందర్‌లాల్‌ను ప్రథమ చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స అనంతరం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సిఐ ఇస్మాయిల్ ప్రభుత్వాసుపత్రి వద్దకు వచ్చి శ్యామ్‌తో మాట్లాడారు. శ్యామ్ పాత్రికేయులతో మాట్లాడుతూ మహిళలపై గౌరవం లేకుండా వెంకటేష్ బాబు వ్యవహరించడాన్ని అడిగేందుకు వెళ్లిన తనపై హత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆరోపించారు. వెంకటేష్‌తో పాటు ఆయన కుమారుడు ప్రముఖ ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన వాచ్‌మెన్‌తో పాటు మరికొందరు హత్యకు కుట్రపన్నారని ఆరోపించారు. తాము కొనుగోలు చేసిన పొలాన్ని దక్కించుకోవాలని కొందరి ప్రోద్బలంతో వెంకటేష్ బాబు అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆరోపించారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు ఆర్యవైశ్యులు వెంకటేష్ బాబుకు ఆర్థిక సాయం అందిస్తూ రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఇందులో జిల్లా ఐసిడిఎస్ అధికారిణి భర్త కోటా ధనుంజయ, నంద్యాలకు చెందిన వైసీపీ సానుబూతిపరుడు రియలెస్టేట్ వ్యాపారి బుగ్గరపు నాగరాజుతో పాటు కోటా గురువయ్యకు చెందిన కుమార్తె మాలెపాటి లీలావతి, మాలెపాటి నాగార్జున కుమార్, సుమన్‌లు ఇందుకు కారణమని అన్నారు. వీరిలో ఇద్దరు హైదరాబాద్ మరియు నంద్యాలలో రియల్ మాఫియాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంకటేష్ బాబు కుమారుడు తమకు కొరియర్‌లో కొందరు లక్ష పాంప్లెట్లు పంపారని పోలీసు స్టేషన్‌లో వెల్లడించడం శ్యామ్ ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తుంది. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో ఆసక్తికరమైన అంశాలు బయటికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రెవెన్యూ అధికారుల సమస్యలను పరిష్కరించాలి – టీడీపీ ఇంఛార్జ్



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో రెవిన్యూ శాఖలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ గ్రీవెన్స్ ఏర్పాచచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇంచార్జ్‌లు ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్‌ను ఎమ్మెల్యేలు, ఇంచార్జీల అభ్యర్థుల మేరకు శుక్రవారం జరిగిందన్నారు. ప్రజలు సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. ఎక్కువగా గత ప్రభుత్వంలో చేసిన రెవిన్యూ సమస్యల వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెవిన్యూ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వత్తుల నిరసన



మహానంది క్షేత్ర పరిధిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్రవాదులు దాడులు చేసి 28 మంది పర్యాటకులను హతమార్చిన సంఘటనపై మహానంది క్షేత్ర పరిధిలో నిరసనలు వ్యక్తం చేశారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని ప్రజలు, విశ్వహిందూ పరిషత్, ఆంఎస్ఎస్, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులతో పాటు శిరివెళ్ల, రుద్రవరం మండలాల ప్రజలు పాల్గొని పెద్దనంది విగ్రహం నుంచి మహానంది క్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల కాల్పులకు నేలకొరిగిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొవ్వత్తులతో వారికి నిరసనలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ ఉగ్రవాదులను పట్టుకుని వారికి నడి రోడ్డుపై కఠిన శిక్షలు విధించాలని అన్నారు. పర్యాటకులను హిందువులా అని అడిగి మరి కాల్చి చంపారని వారి ఉన్మాదాన్ని, ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు కఠినమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.

# భక్తురాలికి బంగారు గొలుసు భద్రంగా అప్పగింత



బంగారు గొలుసును భక్తురాలికి అందజేస్తున్న ఆలయ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో దైవ దర్శనానికి వచచి పోగొట్టుకున్న బంగారు గొలుసును ఆలయ అధికారులు భద్రంగా అప్పగించారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రంలోని మాదగిరి జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రాజేశ్వరీ కుటుంబ సమేతంగా మహానందికి వచ్చారు. బయటి కోనేరుల వద్ద జారవిడుచుకున్న బంగారు గొలుసు అక్కడ విధులు నిర్వహిస్తున్న హోమ్‌గార్డ్ కోటయ్యకు చిక్కడంతో ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డికి అప్పగించారు. మైక్ ద్వారా అనౌన్స్ చేయించి ఆనవాళ్లను సేకరించి ఆ భక్తురాలికి భద్రంగా అప్పగించారు. ఆలయ అధికారులు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పదిలో ఏపీలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి సన్మానం

- నంద్యాలకే వన్నె తెచ్చిన బాలికలు
- పది ఫలితాల్లో బాలా అకాడమీ విద్యార్థుల ప్రతిభ



రాష్ట్ర ద్వితీయ స్థానంలో నిలిచిన ఇస్రత్‌ను సన్మానిస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



విద్యార్థినులను అభినందిస్తూ మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల విడుదలైన పది ఫలితాలలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో 600కు 599మార్కులు సాధించి నంద్యాల పేరు ప్రతిష్టలు తెచ్చిన ఇస్రత్....బాలా అకాడమీలో చదువుతూ పది ఫలితాలలో 600కు గాను 592 మార్కులు సాధించిన అఫియాలతో పాటు వారి తల్లిదండ్రులను 600 మార్కులకు గాను 588 సాధించిన మధునానిని వీరితో పాటులగా 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు బాలా అకాడమీ విద్యార్థులు నంద్యాలకే కాకుండా పాఠశాలలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తెచ్చారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దండె దస్తగిరి, బాలా అకాడమీ వ్యవస్థాపకులు కొండయ్య, రవీంద్రనాథ్‌లు కొనియాడారు. శుక్రవారం బాలా అకాడమీలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థుల కు అభినందన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ పదిలో రికార్డు మార్కులతో చరిత్ర సృష్టించిన విద్యార్థిని రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచి నంద్యాల జిల్లాకు మంచిపేరు సంపాదిం చారని ఈరోజుల్లో ఆడపిల్లలే అత్యధిక మా ర్కులతో విజేతలు నిలుస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం పాఠశాల యాజమాన్యం పాటించిన ప్రణాళిక, ఎక్కువ మొత్తంలో పరీక్షలు నిర్వహించడం ప్రతి విద్యార్థిపై కనబరిచిన శ్రద్ధ చూపించిన అంకితభావం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ బాలా అకాడమీలో పాఠశాల నంద్యాలలోనే 50సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందిస్తూ ఎదుగులేని విద్యాసంస్థగా నిలిచిందని తెలిపారు. ప్రిన్సిపాల్ మాధవీలత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం పాఠశాల అవలంభించిన ప్రత్యేక ప్రణాళిక అన్నారు యాజమాన్యానికి పూర్తిగా సహాయం అందించిన ఉపాధ్యాయులకు, విద్యార్తుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 2025 సంవత్సరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్న ఏపిపిఎస్ఏ సభ్యులు రవీంద్రనాథ్‌ను ఘనంగా సన్మానించారు.

# ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు డీఎస్పీ దృష్టికి



సమస్యలను ఆదోని డిఎస్పీ హేమలకు వివరిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** డివిజన్‌లో ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆదోని డిఎస్పీ ఎం. హేమలత దృష్టికి తీసుకెళ్లినట్లు ఏపిటిఎఫ్ ఆదోని డివిజన్ మండల అధ్యక్షుడు వై. ముత్తన్న తెలిపారు. తనతో పాటు ఎన్‌టిఎఫ్ రాయలసీమ ఇన్‌చార్జ్ మోపిరి సూర్య, ఇతరులు డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఎస్టీ ఉపాధ్యాయులతో పాటు నిరుపేద ఎరుకుల కులస్తులు సమస్యలను ఎదర్కోంటున్నారన్నారు. వారి జీవన విధానాన్ని మార్చెలా ప్రభుత్వం చోరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గోన్నారు.

సూర్య www.suryaa.com



## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దొర్నిపాడు మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ శుక్రవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్‌రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నూతనంగా నియమితుడైన ఎస్సై సత్య నారాయణకు అభినందనలు తెలిపి మా సొంత మండలమైన దొర్నిపాడులో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## మస్టర్లు ఇవ్వకుండా ఉపాధి పనులు ఎలా చేపడతారు..?

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని ముచ్చిగేరి గ్రామంలో ఉపాధికూలీలకు మస్టర్లు ఇవ్వకుండా గ్రామంలో ఉపాధి పనులు ఎలా చేపడతారని గ్రామ టిడిపి నాయకుడు బెల్లం ఈరన్న ఉపాధి సిబ్బంది పై ధ్వజమెత్తారు. శుక్రవారం ముచ్చిగేరి గ్రామంలో విలేకరులతోఅయన మాట్లాడుతూ అధికారులు కూడా అధికారపార్టీలో ఉన్న ఇద్దరు నాయకులు మధ్య గలటాలు పెట్టోద్దని అధికారులను కోరుతున్నాను అని అన్నారు. మాఇద్దరిలో ఎవరికో ఒకరికి ఉపాధి పనులు భాద్యతలు అప్పగిస్తే అందులో ఒకరు సక్రమంగా ఉపాధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. మొన్న అధికారులు కూలీలకు మస్టర్లు ఇవ్వకుండా ఎలా కూలీలతో పనులు చేయిస్తారని వారికి ఎవరు కూలీలు ఇవ్వాలని ఆయన అధికారులను ప్రశ్నించారు.అయితే తాము కూలీలకు పనులు చేయమని ఎవ్వరికీ చెప్పలేదని ఎంపిడిఓ జయరాముడు. టెక్నికల్ అసిస్టెంట్ ఖాదర్ బాషాలు తెలిపారు. శుక్రవారం ఎంపిడిఓ గ్రామానికి చేరుకొని ఇద్దరు రాజకీయ నాయకులు మధ్య ఏర్పడిన విభేదాలు వల్ల ఉపాధి పనులు అర్ధాంతంగా ఆగిపోయాయిని అయితే ఆ ఇద్దరు మధ్య రాజీ కుదిర్చి గ్రామంలో త్వరలో ఉపాధి కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తామని అయన చెప్పి వెళ్లిపోయారు.

## మలేరియా జ్వరం పట్ల అప్రమత్తంగా ఉండాలి




గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యఆరోగ్య సిబ్బంది

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మలేరియా జ్వరం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు రంగారవళి, ఆదోని మలేరియా అధికారి సాయి బాబా అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో వైద్యఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గ్రామ పురవీదుల గుండా సాగింది. మలేరియా జ్వరం దోమకాటు వల్ల వస్తుందని కావున వీదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మలేరియా సోకకుండా ఉండేందుకు తీసుకుకోవాలసిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడిఓ, ఈఓఆర్‌డిలకు ఘన సన్మానం



సన్మానించిన పంచాయితీ కార్యదర్శులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 24వ తేది గురువారం కర్నూలు నగరంలోని జిల్లా పంచాయితీరాజ్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా వెల్దుర్తి మండల ఎంపిడిఓ సుహాసిని ఉత్తమ ఎంపిడిఓగా, ఉత్తమ ఈఓఆర్‌డిగా వెల్దుర్తి ఈఓఆర్‌డి రవికిషోర్‌లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఎంపిడిఓ సుహాసినీ, ఈఓఆర్‌డి రవికిషోర్‌లను వెల్దుర్తి మండల పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అనంతరం అభినందించారు. సీనియర్ అసిస్టెంట్, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి బాధాకరం

### వెల్దుర్తి ముస్లిం సోదరులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** కశ్మీర్‌లోని పహెల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి బాధాకరమని వెల్దుర్తి ముస్లిం సోదరులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జామియా మజీద్ నందు ప్రార్థనల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మన భారతీయు పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి, చంపడం చాలా దుర్మర్గమైన చర్య అన్నారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల రహిత భారత దేశంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ ముస్లిం సోదరులు హాఫీజ్‌సాబ్, తాజుద్దీన్ ఖాద్రీ, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్న ముస్లిం సోదరులు

# ఉగ్రవాద భూతాన్ని అణిచివెయ్యాలి..

★పహల్గాంలో ప్రాణాలు కోల్పోయిన వారిపట్ల కొవ్వొత్తుల ప్రదర్శన

★హిందూ,ఉపాధ్యాయ సంఘాలు, జామియా మజీద్ ఆధ్వర్యంలో శాంతి ప్రదర్శనలు







**ఎమ్మిగనూరు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రపంచంలో పెట్రేగి పోతున్న ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలించి వెయ్యాలని హిందూ, ఉపాధ్యాయ, జామియా మజీద్ పెద్దలు కేంద్ర పాలకులను డిమాండ్ చేశారు. శుక్రవారం వారు వివిధ సందర్భాల్లో విడివిడిగా మౌన , శాంతి ప్రదర్శనలు చేపట్టారు. పహల్గాంలో ముష్కరుల చేతిలో దారుణంగా హత్యకు గురి అయిన వారిపట్ల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొతుల ర్యాలీ చేపట్టారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఓం శాంతి కూడలి నుండి దాదాపు రెండు కి.మీ సోమప్ప కూడలి వరకు పెద్దెత్తున నినాదాలతో ర్యాలి చేపట్టారు. పాకిస్తాన్ దేశ జాతీయ పథాకాన్ని తగబెట్టారు,ఇటాంటి సమయంలో హిందువులు మేలుకోవాలన్నారు. కాశ్మీర్ పర్యాటకులతో ఆ రాష్ట్రం ఆదాయం సమకూరుతుందని అలాంటి ప్రదేశాలను ఉగ్రవాదులు టార్గెట్ చేసి హిందువులను దారుణంగ హతమార్చడం చాలా హేయమైన, పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు. ఈ సందర్భంగా సత్యనారయణరెడ్డి, తొగట నర సింహ , ప్యాలకుర్తి దివాకర్ రెడ్డి, తదితరులు ఉగ్రవాదులు చేసిన హింసాకాండపై మండి పడ్డారు. అలాగే ఎమ్మిగనూరు జామియా మజీద్ పెద్దలు ఈసూబ్ మౌలానా, సయ్యద్ చాంద్‌ల ఆధ్వర్యంలో ర్యాలి చేపట్టారు. ఉగ్రవారుదుల చర్యలపట్ల ఇండియన్ ముస్లీంలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# ఉగ్రవాదుల మారణకాండపై భగ్గుమన్న ఆదోని

- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీలో దండెత్తిన జనం
- పాకిస్తాన్ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన పట్టణ వీధులు
- పార్టీలకతీతంగా పాల్గొన్న టీడీపీ, వైసీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు




**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ఆదోని ప్రజలు భగ్గుమన్నారు. 28మంది అమాయక ప్రజలపై ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ.. ఆదోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మృతులకి నివాళిగా శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో భారీర్యాలీచేపట్టారు. పట్టణంలోనివిశ్వహిందూపరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ ర్యాలీలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బసవన్న గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు సాయిప్రసాద్ రెడ్డి, ప్రకాష్ జైన్, విట్టా రమేష్, గుడిసె ఆది కృష్ణమ్మ, కునిగిరి నీలకంఠ, నాగరాజుగౌడ్, శాంత, కౌన్సిలర్లు, టీడీపీ, వైసీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులతో పాటు కుల మతాలకతీతంగా వేలాది మంది జనం రోడ్డెక్కారు. అలాగే పలు రాజకీయ పార్టీలు, హిందూ సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు. కాశాయ జెండాలు, కండువాలతో ముందుకు సాగారు. ఉగ్రదాడి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాకిస్తాన్ డౌన్ డౌన్, భారత్ మాతాకి జై, జై శ్రీరాం నినాదాలతో పురవీధులలో మార్మోగింది. భారత్ పర్యాటకులపై ఉగ్రదాడి దారుణమని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అమాయక ప్రజలపై ఆయుధాలతో వచ్చి దొంగచాటుగా కాల్చడం కాదు. చీము నెత్తురు ఉంటే ఇండియాతో డైరెక్టుగా యుద్ధానికి రావాలని ఆయన సవాల్ విసిరారు. టూరిస్టులను చంపిన మిమ్మల్ని ఇండియా వదిలిపెట్టే ప్రసక్తేలేదని అంతకుఇంత అనుభవిస్తారని బీజేపీ నాయకులు విట్టా రమేష్, కునిగిరి నీలకంఠలు హెచ్చరించారు. ఉగ్ర దాడికి పాల్పడిన వారిని, దానికి సహకరించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ డిమాండ్ చేశారు. పాకిస్తాన్ దొంగచాటుగా మారణకాండ సృష్టిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని పలువురు ఘాటుగా స్పందించారు. అవసరమైతే ఇండియాలో పుట్టిన ప్రతి ఒక్కరూ సైనికుడిగా మారుతారని హెచ్చరించారు. అనంతరం మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కుల మతాలకతీతంగా భారతదేశం మొత్తం ఐక్యంగా ఉందన్న సంకేతాన్నిచ్చారు. ఈ ర్యాలీకి పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. అంతముందు విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు.. ఉగ్రదాడిని నిరసిస్తూ.. పట్టణంలో ప్రజలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించారు.

## ఉగ్రవాదుల ఉన్మాద మారణ కాండను ఖండించిన నంద్యాల ఐఎంఏ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉన్మాద ఉగ్రవాదులు సాధారణ యాత్రికులపై చేసిన మారణకాండను నంద్యాల ఐఎంఏ తీవ్రంగా ఖండిస్తోందని ఐయంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నంద్యాల ఐఎంఏఅధ్యక్షులు.డాక్టర్ మధుసూదన రావు నంద్యాల ఐఎంఏ మాజీఅధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి.డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర ఐఎంఏ వర్కింగ్ కమిటీ సభ్యులు: డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ వినోద్, డాక్టర్ హరిత తెలిపారు.ఈ ఉన్మాద చర్యకు పాల్పడిన వారిని మరొకరుఇటువంటి చర్యలకు పాల్పడాలంటే భయపడే స్థాయిలో శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే ఉగ్రవాదులను ఉక్కు పాదంతో అణిచివేసి ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అంతం చేయాలని కోరారు.హిందూ,ముస్లిం ప్రజల మధ్య ప్రతీకార భావాలను రేకెత్తించడం, దేశంలో అల్లర్లకు దారి తీసేలాచేయడం,తద్వారాభారత దేశంలో అనిశ్చిత స్థితి, అల్లకల్లోలం,మత విద్వేషాలు సృష్టించి అంతర్జాతీయంగా దేశాన్ని బలహీన పడేలా చేయాలని హేయమైన ఉన్మాద చర్యలకు ఉగ్రవాదులు పాల్పడ్డరన్నారు.ఉగ్రవాదుల దుష్ట పన్నాగాలు ఫలించకుండా అన్ని మతాల ప్రజలు సంయమనంతో దేశ సమగ్రతను కాపాడడంలో భాగం కావాలని మతసామరస్యం,జాతీయ సమైక్యతఆదర్శ నినాదం కావాలన్నారు.

## వాహనాదారులు హెల్మెట్లు లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**దొర్నిపాడు, మేజర్ న్యూస్ :** వాహనాదారులు లైసెన్సులు ఇన్సూరెన్సు హెల్మెట్లు తప్పనిసరిగా కలిగి వుండాలి అని ఎస్సై సి. సత్య నారాయణ వాహనదారులకు సూచించారు శుక్రవారం మండలం కేంద్రమైనా దొర్నిపాడు పోలీస్ స్టేషన్ సమీపమున తన సిబ్బందితో వాహనాల తనిఖీ రోడ్ భద్రత పై అవగాహన కలిపించారు. వాహనదారులు హెల్మెట్లు,లైసెన్స్,ఇన్సూరెన్సు పత్రాలు ,సీటుబెల్ట్ తప్పనిసరిగా వాడాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్ భద్రత ఉల్లంఘనలకు పాల్పడ్డారాదు అని మితిమీరిన వేగం తగ్గించుకొని వాహనాలనునడపాలని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీ నిర్వహించి సరైన పత్రాలు హెల్మెట్లు లైసెన్స్ లేని వాహనాలను జరి మాను విధించారు.ఎస్సై సి. సత్యనారాయణపోలీస్ లు ప్రసాద్ రావ్ ,మదార్ వలి ,హోమ్ గార్డ్ లు సుబ్బయ్య , వలి పాల్గొన్నారు.

# లూజు పత్తివిత్తనాలు అమ్మకందారులపై చర్యలు తప్పవు..

**-ప్రతి రైతుకు రసీదు తప్పనిసరి ఇవ్వాలి**
**-ఏఓ. మల్లేష్ కుమార్**
**-పత్తి విత్తన దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో శుక్రవారం పత్తి విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి మండలంలోని ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ, కిసాన్ మాల్,మన గ్రోమోర్ సెంటర్ల నందు పత్తి విత్తనాలను పరిశీలించారు. ఈ దుకాణాల నుండి పరీక్షా నిమిత్తం పత్తి నమూనాలను


పత్తి ప్యాకెట్ ను పరిశీలిస్తున్న ఏఓ. మల్లేష్ కుమార్

శాంపుల్స్ తీసి విశాఖపట్నం మరియు తిరుపతి ల్యాబ్ నకు పంపునట్లు అయన తెలియజేశారు. ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఒక పత్తి విత్తనం ప్యాకెట్ 475 గ్రాములు, ఒక పత్తి విత్తన ప్యాకెట్ ధర901/- రూపాయలు అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా రైతులకు రసీదు ఇవ్వాలని తెలిపారు. రైతులు కూడా పంట పూర్తి అయేంతవరకు ఆ పత్తి విత్తన ప్యాకెట్లను మరియు రసీదును భద్రపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా మండలంలో లూజు పత్తి విత్తనాలు అమ్మినచో అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై దాడిపట్ల ముస్లిం సంఘాల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై సాయుధ ముష్కరుల దాడిని ఆళ్లగడ్డ ముస్లిం సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పాత మసీదులో ప్రార్ధనలు నిర్వహించి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాషా లు మాట్లాడుతూ ఇది అత్యంత హేయమైన చర్య అని ఇస్లాంలో ఇటువంటి మతపరమైన చర్యలకు తావు లేదని పేర్కొన్నారు.

# మలేరియా నిర్మూలనకు పాటుపడుదాం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మలేరియా నిర్మూలనకు ప్రతిఒక్కరు పాటుపడాలని వైద్యులు అంజలి తెలియజేసారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరంపరిసరాల శుభ్రత, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించడం, దోమలు పుట్టకుండా చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో సూపర్వైజర్ రామలింగారెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ నాయక్,యూడిసి సత్యనారాయణ రాజు,హెల్త్ అసిస్టెంట్ మనోహర్,ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# దేవర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు ఆహ్వానం



**తుగ్గలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీ తండాలో ఈనెల 29వ తేదీ జరగనున్న గ్రామ దేవర ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు శుక్రవారం జడ్పిటిసి పులికొండనాయక్, వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు రమావత్ వెంకటేష్నాయక్,వైఎస్ఆర్సిపి నాయకులు రమావత్ రాజు నాయక్, స్థానిక ప్రజలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ తప్పనిసరిగా దేవర ఉత్సవాలకు హాజరై అమ్మ వారి ఆశీర్వాదములు తీసుకుంటానని తెలియజేశారని జెడ్పిటిసి పులికొండ నాయక్ తెలిపారు.

## ఉగ్రవాదదాడిలో దాడిలో మరణించినవారికి అశ్రునివాళి- క్రొవ్వొతులతో ర్యాలీ

**కోసిగి మేజర్ న్యూస్:** కాశ్మీర్ ఫల్గానాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరులకు అశ్రునివాళులర్పించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు తెలిసీ తెలియని అమాయకులపైదాడులుచేసి దారుణంగా చంపేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. మార్కెండేయ దేవాలయం నుండి వైయస్ఆర్ సర్కిల్ వరకు క్రొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. మతాల పేరుతో దాడులు చేస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. పెళ్ళి అయి ఆరురోజులు అయిన పర్యాటన కొరకు కాశ్మీర్కు వెళ్ళిన నవదంపతులపై మతంపేరు అడిగి కాల్చేయడం ఏమిటని వారన్నారు. ఇలాంటి మతోన్మాద ఉగ్రవాదులను ఉరితీయాలనిడిమాండ్ చేశారు.


క్రొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విశ్వహిందూపరిషత్ సభ్యులు

# ఉత్తమ అధికారిగా అవార్డు స్వీకరణ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి, ఇన్చార్జ్ ఎంపీడీఓ రాజేంధ్రప్రసాద్ ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీఓ రాజేంధ్రప్రసాద్ జిల్లా జాయింట్కలెక్టర్ విష్ణుచరణ్,డిపీఓ జమీవుల్లా,డిప్యూటి సిఈఓ సుబ్బారెడ్డిల చేతుల మీదుగా అవార్డును,ప్రసంసాపత్రాన్ని అందుకున్నారు.మండలంలోని అన్ని శాఖల అధికా రులు,పంచాయతీ కార్యదర్సులు,సచివాలయాల సిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు అందుకున్నానని రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఇన్చార్జ్ ఎంపీడీఓను పలువురు అభినందించారు.


జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

# హెూరాహెూరీగా సాగిన బండలాగుడు పోటీలు

**ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మల్లెల, ఉప్పమాగులూరు వృషభాలు. రూ.50, రూ.40 వేలు ప్రథమ, ద్వితీయ బహుమతులు.**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో చారిత్రాత్మక ఎస్పిజి చర్చి 2వ పునర్మిణా ప్రతిష్ట (దోరల తిరుణాల) మహెూత్సవాలలో భాగంగా 2వ రోజు శుక్రవారం నిర్వహించిన న్యూ క్యాటగిరి వృషభరాజముల పోటీలు హెూరహెూరిగా కొనసాగాయి. ఈ పోటీలను నిర్వాహకులు చర్చి సంఘ పెద్దలు, డెండి షఫర్డ్ యూత్, స్త్రీల మైత్రి కమిటి, సండే స్కూల్ చిల్డ్రన్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను ఎస్పిజి చర్చి ఫాదర్ రెవ. రామనాథుల ఆడమ్ ఇమ్మానియేల్ సంజీవ రాజు ఇండ్ల లక్ష్మిరెడ్డి, కోట గారి శేషు రమేష్, ఇండ్ల రమణారెడ్డి పవన్ కుమార్ గౌడ్( బాబు) సంఘపెద్దలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ జిల్లాల నుండి సుమారు 11 జతల వృషభాలు పాల్గొనడం విశేషం. ఏండా వేడిమిని లెక్క చేయక హెూరాహెూరిగా నువ్వా నేనా అన్నట్లు కొనసాగిన ఈ పోటీల్లో . వైఎస్సార్ జిల్లా, అలంఖాన్పల్లె, నంద్యాల జిల్లా మల్లెల గ్రామాల (కంబైన్డ్) చెందిన వెంకటరామిరెడ్డి, షేక్.మహిమూన్ల కు చెందిన వృషభరాజములు నిర్ణీత 20 నిమిషాలలో 4250 అడుగుల దూరాన్ని సునాయసంగా అధిగమించి ప్రథమ స్థానంలో విజేతగా నిలవడంతో వారికి మొదటి బహుమతి నగదు రూ.50000లు, బాపట్ల జిల్లా,విజేతగా నిలవడంతో వారికి మొదటి బహుమతి నగదు రూ.50,000లు, బాపట్ల జిల్లా,ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన రవిశంకర్రెడ్డి, నంద్యాల జిల్లా, వనికెందిన్నే గ్రామానికి చెందిన రాంచరణ్కు చెందిన వృషభరాజములు నిర్ణీత 20 నిమిషాలలో 4000 అడుగుల దూరాన్ని సమానంగా అధిగమించడంతో ద్వితీయ స్థానంలో నిలువటంతో ఇరువురికి రూ. 40,000ల నగదు బహుకరించారు. అదే విధంగా 20 నిమిషాల్లో 4000ల అడుగుల దూరాన్ని అధిగమించిన నంద్యాల జిల్లా, కొత్తపల్లెకు చెందిన వెంకట హరికకు చెందిన వృషభములు 3638.07 అడుగల దూరాన్ని అధిగంచి తృతీయ స్థానంలో నిలిచి రూ.30,000ల నగదును గెలుపోందాయి. వైఎస్సార్ జిల్లా, పోతురెడ్డిపల్లె గ్రామం, కొండ సురేఖకు చెందిన వృషభాలు నాలగవ స్థానంలో నిలిచి రూ.20,000ల నగదును బహుమతిగా గెలుపొందాయి. నిర్ణీత సమయంలో 3498.17 విజేతగా నిలవడంతో వారికి మొదటి బహుమతి నగదు రూ.50,000లు,బాపట్లజిల్లా, ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన రవిశంకర్రెడ్డి, నంద్యాల జిల్లా, వనికెందిన్నే గ్రామానికి చెందిన రాంచరణ్కు చెందిన వృషభరాజములు నిర్ణీత 20 నిమిషాలలో 4000అడుగుల దూరాన్ని సమానంగా అధిగమించడంతో ద్వితీయ స్థానంలో నిలువటంతో ఇరువురికి రూ. 40,000ల నగదు బహుకరించారు. అదే విధంగా 20 నిమిషాల్లో 4000ల అడుగుల దూరాన్ని అధిగమించిన నంద్యాల జిల్లా, కొత్తపల్లెకు చెందిన వెంకట హరికకు చెందిన వృషభములు 3638.07 అడుగుల దూరాన్ని ఛేదించిన వైఎస్సార్ జిల్లా, బాలాయగారిపల్లె గ్రామానికి చెందిన విష్ణువర్ధన్రెడ్డి వృషభాలు ఐదవ స్థానంలో నిలిచి రూ.10,000ల నగదు బహుమతిని గెలుపోందాయి. ప్రకాశం జిల్లా, మర్రివేముల గ్రామానికి చెందిన బ్రహ్మనాయుడు వృషభాలు 3064 అడుగుల దూరాన్ని ఛేదించి 6వ స్థానంలో నిలవడంతో రూ.5,000ల నగదును అందజేశారు. నంద్యాల జిల్లా, వనికెందిన్నే గ్రామానికి చెందిన గొల్లపల్లి రాంచరణ్కు చెందిన వృషభాలు 20805.03 అడుగుల దూరాన్ని ఛేదించి 7వ స్థానంలో నిలిచి రూ.4,000ల నగదు బహుమతిని గెలుపోందాయి. మిగిలిన 3 జతల వృషభాలకు రూ.3,000ల నగదు కన్సోలేషన్ బహుమతులను దాతలు అందజేశారు. ఈ బండలాగుడు పోటీలను విక్షించేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వీరి సౌకర్యార్థం సంఘ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్గనైజర్స్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇ.లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి, మాజి సాగునీటి సంఘం అధ్యక్షుడు శేశు రమేష్, మహబూబ్బాష, సుబ్బారాయుడు, ప్రధానోపాధాయుడు సుజీవ్, దాతలు తప్పెట యోహన్, ఆనందరాజు, చిన్నమస్తానయ్య. వి.సాయినాద్ రెడ్డి దేవప్రియం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి పల్లకీ సేవ


అమ్మ వారి పల్లకి సేవ దృశ్యం

**బనగానపల్లె, రూరల్ మేజర్ న్యూస్ :** బనగానపల్లి మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భం గా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కమ్మలదిన్నె టూ ఎమ్మిగనూరుకు డబుల్ రోడ్డు మంజూరుకు కృషి చేయండి

**ఆర్. ఎ. వి. ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** శుక్రవారం రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ఏవీఎఫ్) ఆధ్వర్యంలో మాధవరం గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డికి సమస్యలపైవినతిపత్రం ఇవ్వడం జరిగిందని విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ శుక్రవారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మిగనూరు పట్టణం నుండి కోసిగి కి వెళ్లే రోడ్డు. కమ్మలదిన్నె గ్రామం వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని అయనచెప్పారు. అటుగా ప్రయాణించే విద్యార్థులు ప్రభుత్వ అధికారులు రోజు వారి కూలీలు రైతులు నిత్యం నరకయాతనతో ప్రయాణం చేస్తు మరోవైపు రోడ్డు ప్రమాదాలకుయాక్సి గురైయి ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామికి వెళ్లే భక్తులు సైతం నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో డబుల్ రోడ్డు మంజూరు చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగిల్ రోడ్డుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని అయితే డబుల్ రోడ్డు మంజూరు కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాఘవేంద్రరెడ్డిని వారు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ శేషు రవీంద్ర వీరేష్ తదితరులు పాల్గొన్నారు.







# అహోబిలంలో కొనసాగుతున్న వసంతోత్సవాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో వసంతోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ఉత్సవ ముహుర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు మధుసూదన్ తదితరులు వేదమంత్రాల మధ్య పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

**అహోబిలేశుని దర్శించుకున్న విదేశీ భక్తులు :** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వసంతోత్సవాలలో శుక్రవారం విదేశీ భక్తులు పాల్గొన్నారు. విదేశీ పర్యాటకులు సాంప్రదాయ దుస్తులను ధరించి శ్రీ స్వామివారిని,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి శ్రీ స్వామి వారి హారతి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎగువ అహోబిలం క్షేత్రంలో కూడా విదేశీ భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# ఆన్‌లైన్ శిక్షణ తరగతులను విద్యార్థులు వినియోగించుకోవాలి

### – కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 25నుండి మే 28వ తేదీ వరకు 8నుండి 12వ తరగతి విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు, జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో జిల్లా విద్యా శాఖ కార్యాలయంలోని వర్చువల్ స్టూడియోలో నిర్వహిస్తున్న ఉచిత ఆన్‌లైన్ మాస్టర్ క్లాస్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25నుండి మే 28వరకు నైపుణ్య ఐఏఎస్ కోచింగ్ అకాడమీ వారి సహకారంతో 8 నుండి 12వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, నైపుణ్య, అభివృద్ధి శిక్షణ తరగతులను వర్చువల్ విధానం ద్వార నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సబ్జెక్టుల ను ఎంచుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవా లన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా జిల్లాలో విద్యార్థుల కొరకు వర్చువల్ తరగతులు ప్రారం భించామని గుర్తుచేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్‌పాల్ మాట్లాడుతూ ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించి లింక్ వివరాలు క్లాస్ టీచర్ ద్వారా విద్యార్థులకు షేర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సిఈఓ డా. వేణుగోపాల్, నైపుణ్య ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ, విషయ నిపుణులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులను పరిశీలిస్తున్న కలెక్టర్

# శ్రీ మఠంలో ఘనంగా బంగారు పల్లకోత్సవం



స్వామివారి పల్లకోత్సవం నిర్వహిస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శుక్రవారం ద్వాదశి వేడుకలను పురస్కరించుకొని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన అర్చకులు కపిల్ స్వామి, సహాయ పిఆర్ఓ వ్యాసరాజాచార్ ఆధ్వర్యంలో వృత్తిక బంగారు పల్లకీలో ఉంచి అశేష జనం మధ్య మంగళవాయిద్యాలతో, వేదమంత్రోశ్చరణలతో శ్రీ మఠం ప్రకారం చుట్టు ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకీ సేవ చేయించిన భక్తుల పేరు గోత్రనామాలపై పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వీరందరికి శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదీంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని ఖండిద్దాం.. శాంతికి మద్దతు ఇస్తాం..!




క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కాలేజీ యాజమాన్యం, విద్యార్థినీలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థినీలు కాలేజీ క్యాంపస్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదాన్ని ఖండిద్దాం..శాంతికి మద్దతు ఇస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాలేజీ సిఈఓ డాక్టర్ హరీష్ కృష్ణ, చైర్మన్ అశోక్ వర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆర్ నవీన్‌లు మాట్లాడుతూ ఈ దేశం మనందరిది అని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి క్రూరమైన చర్యలు మన మానవీయ విలువలపై దాడి చేస్తున్నాయని మనం జాతీయ సమైఖ్యతకు ప్రాధాన్యతనిస్తూ బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలవాలన్నారు. మన విద్యార్థులు భవిష్యత్తులో దేశాన్ని అభివృద్ధి దిశలో నడిపించాలని, శాంతి, ఐక్యత విలువలు చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎమ్మెల్యే

### – పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. సిఎం చంద్రబాబు జన్మదిన వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఆరవ రోజు శుక్రవారం రాత్రి సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె నృత్య కళాకారులు నారాయణస్వామి, కరీముల్లా, రోహిత్, నాగసాయి, ప్రదీప్‌లను ఆమె సత్కరించారు. పిహెచ్‌డి తీసుకున్న భాను స్వామి హంస అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓర్వకల్లులో ఇప్పటికే అనేక పరిశ్రమలు వచ్చాయని ఇంకా పరిశ్రమలు రానున్నాయని వీటి కోసం పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు ఇప్పటికే వచ్చాయని రానున్న రోజుల్లో ఇంకా అనేక అవకాశాలు రానున్నాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా నాల్గోసారి పని చేయడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా వారంరోజుల పాటు సిఎం జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామని నేటితో కార్యక్రమాలకు ముగింపు చెబుతామన్నారు. కరీముల్లా నారాయణస్వామి, రోహిత్, నాగసాయి, ప్రదీప్ శిష్య బృందం అనేక శాస్త్రీయ జానపద నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితను టీజీవి కళాక్షేత్రం సభ్యులు మహమ్మద్ మియా, యాగం ఈశ్వరప్ప, శివయ్య, సివిరెడ్డి, ఇనాయత్, సంఘు ఆంజనేయులు, రాముడు, లక్ష్మన్న, సోమశేఖర్ తదితరులు సత్కరించారు. నేడు ముగింపు కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరవుతారన్నారు. ఎందరో మానవులు అనే గీతాన్ని ఆలపించారు. అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సిఎం చంద్రబాబు రాష్ట్రానికి అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలోని గాయకులను సమీకరించి ఐదోరోజు సంగీత విభావరి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో బాగంగా గాయకులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం మాజీ అధ్యక్షులు దస్తగిరి, మున్సిపల్ మేనేజర్ చిన్న రాముడు, కార్యదర్శి మహమ్మద్ నియాలు వున్నారు. సన్మానం అందుకున్న సంగీత కళాకారులు ఇబ్రహీం హబీబ్ శ్రీనివాసులు ఈఆర్కె ప్రసాద్, కె బాల వెంకటేశ్వర్లు, ఎస్ ఖాజావలితో పాటు సుధారాణి, సుజాత, మహమ్మద్ మియాలు వున్నారు. అనంతరం గజల్స్ జానపద పాటలు సినిమా పాటలు గాయకులు ఆలపించారు. నేడు నృత్య విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నందీశ్వరునికి ఘనంగా అభిషేకం



నందీశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో గర్భాలయం ముందు వెలిసిన శ్రీ నందీశ్వర స్వామికి (బసవన్న) ఘనంగా పంచామృతాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం చైత్ర బహుళ త్రయోదశి మహాప్రదోషం సందర్భంగా నందీశ్వరునికి విశేష పూజలను నిర్వహించారు. వేద పండితులు నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ వేద మంత్రాలతో ఆలయ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డిచే గణపతి పూజ, పుణ్యాహవాచనం, పీఠార్చన పూజలను నిర్వహించారు. అనంతరం అధికారులతో పాటు భక్తులచే విశేష ద్రవ్య పంచామృతాభిషేకాలను వేద పండితుల వేద మంత్రాలతో నిర్వహించారు. ప్రత్యేక హారతులు ఇచ్చి అలంకారాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

# కందుల కొనుగోలులో నాణ్యత పాటించాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామంలో కంది పంట కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కందుల కొనుగోలు గడువు ముగిసినా మరో రెండు రోజులు కొనుగోలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వం కందులను క్వింటాకు రూ.7550లు మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కుటుంబ సభ్యులతో కలిసి సంఘమేశ్వర క్షేత్రాన్ని సందర్శించారు. క్షేత్రంలోని వేపదారు శివలింగానికి పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. జెసి వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.



కందుల కొనుగోలు కేంద్రాలు పరిశీలిస్తున్న జెసి